PRGI Reg No -“APTEL/26/A1193
నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి.... చదివించండి....
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 162, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 02 - ఆగష్టు - 2026 , వెల రూ.5/-

## ఉరకలెత్తుతున్న గోదావరి... ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

గోదావరి నదికి పెరుగుతున్న వరద ఉద్ధృతి

ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

బ్యారేజీ వద్ద 10 లక్షల క్యూసెక్కులు దాటిన ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో

భద్రాచలం వద్ద 56 అడుగుల వద్ద కొనసాగుతున్న నీటిమట్టం

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచన

2లో




గోదావరి: గోదావరి నదికి వరద ఉద్ధృతి అంతకంతకూ పెరుగుతోంది.

## ఏ యాక్టర్ల ఫోన్లు ట్యాప్ కాలేదన్నారు.. ఫేక్ న్యూస్‌పై కేటీఆర్

ప్రగతి భవన్‌లో కేసీఆర్ క్యాంప్ ఆఫీస్ పెడితే 150 బెడ్‌రూమ్‌లున్నాయని ప్రచారం చేశారు...మరి ఇప్పుడక్కడ ఎవరుంటున్నారు..?

రూ.84 వేల కోట్ల ఖర్చయిన కాళేశ్వరం ప్రాజెక్టును రూ.లక్ష కోట్ల కుంభకోణమని ప్రచారం చేశారు

ఫోన్ ట్యాపింగ్‌లో నన్ను విచారణకు పిలిస్తే పోయాను. ఏ యాక్టర్ల ఫోన్లు ట్యాప్ అయ్యాయి

2లో



## ఉగ్రరూపం దాల్చిన గోదావరి.. పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించిన మంత్రి సీతక్క



- భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు
- మంగపేటలో అధికారులతో కలిసి పర్యటించిన సీతక్క
- వరద నిర్వాసితులతో నేరుగా మాట్లాడిన మంత్రి

2లో

# భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే..

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ..

- ★ ఈ గడ్డపై అడుగుపెట్టడం ఎంతో గర్వకారణం: ప్రధాని మోదీ
- ★ ఉత్తరాంధ్ర పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ
- ★ రూ.18 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- ★ భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అల్లూరి సీతారామరాజు పేరు ఖరారు
- ★ గిరిజన మహిళల థింసా నృత్యం ప్రపంచ రికార్డు సాధించిందన్న ప్రధాని
- ★ చంద్రబాబు దార్శనికతను మనస్ఫూర్తిగా అభినందించిన మోదీ
- ★ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




భోగాపురం: పవిత్రమైన ఉత్తరాంధ్ర గడ్డపై అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సహా సుమారు రూ.18 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. మిగతా 2 లో




## భోగాపురం ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రకు మణిహారం..

### సరికొత్త చరిత్రకు నాంది పలికాం: సీఎం చంద్రబాబు

ఉత్తరాంధ్రలో సరికొత్త చరిత్ర ప్రారంభమైందన్న సీఎం చంద్రబాబు

భోగాపురం ఎయిర్‌పోర్టును ఉత్తరాంధ్రకు మణిహారంగా అభివర్ణన

భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నట్లు వెల్లడి

అవహేళన చేసిన వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారన్న సీఎం

రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామన్న మాట నిలబెట్టుకుంటున్నామని స్పష్టీకరణ

భోగాపురం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారం లాంటిదని, ఈ ప్రాంత దశ, దిశను మార్చే శక్తి దీనికి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో ‘అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం’ ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఒకప్పుడు ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదంటూ అవహేళన చేసిన వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారని, మిగతా 2 లో



2లో

## ప్రతిపక్షాల హేళనలకు అభివృద్ధితో సమాధానమిచ్చాం రామ్మోహన్ నాయుడు

- భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ విమానాశ్రయం సింహద్వారంలా నిలుస్తుందన్న రామ్మోహన్ నాయుడు

## ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ కొత్త అధ్యాయం..

### మోదీని విమర్శిస్తుంటే బాధపడ్డా: డిప్యూటీ సీఎం పవన్

- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ కీలకమన్న పవన్
- దేశాన్ని మోదీ ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ప్రశంస
- చంద్రబాబు మార్గనిర్దేశంలో ఏపీ అగ్రగామి రాష్ట్రంగా మారుతుందని ధీమా
- ప్రధాని మోదీని విమర్శించడం తనను బాధించిందని వ్యాఖ్య



భోగాపురం: ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మిగతా 2 లో

## పెట్టుబడులకు సురక్షిత స్థానమైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలి

### సీఐఐ ఉత్తరాది ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలనలో కొన్ని పాలసీలు ప్రవేశపెట్టారని
- మీ పెట్టుబడులకు రక్షణ
- ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఫ్యూచర్ సిటీకి రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



హైదరాబాద్: పెట్టుబడులకు సురక్షిత స్థానమైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఉత్తరాది ప్రతినిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. పెట్టుబడులకు రక్షణగా నిలుస్తామని హామీ ఇచ్చారు. సీఎంతో సీఐఐ ఉత్తర భారత ప్రతినిధులు మిగతా 2 లో

## అసెంబ్లీలో విద్వేష ప్రసంగాలకు చెక్

### తెలంగాణ స్పీకర్ ఛాంబర్‌లో కమిటీ కీలక భేటీ



2లో

అసెంబ్లీలో వ్యక్తిగత దూషణలకు చెక్ పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్న పొన్నం ప్రభాకర్

వారం రోజుల్లో మరోసారి భేటీ కానున్న కమిటీ

అన్ని పార్టీల సలహాలు తీసుకుంటామన్న మంత్రి

# వాట్సాప్ అంకుల్స్‌పై ఇన్‌స్టా పిల్లలు గెలిచారు

- ★ వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్ జీ ఓటర్లు
- ★ సోషల్ మీడియా వల్లే జవాబుదారీతనం పెరిగిందన్న కేటీఆర్
- ★ నేటి యువతరం రీల్స్ రూపంలో వార్తలు చూస్తోందని వ్యాఖ్య



హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో 50 శాతానికి పైగా జెన్-జీ తరం ఓటర్లే కీలక పాత్ర పోషించబోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇటీవల నీట్ పరీక్ష వైఫల్యంపై జరిగిన పోరులో ‘ఇన్‌స్టా పిల్లలు’ విజయం సాధించారని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన మిగతా 2 లో



2లో

### స్కిల్ వర్సిటీలో రిసెర్చ్ సెంటర్‌ను

## ఏర్పాటు చేయాలి

- పోర్టులకు అనుసంధానంగా రహదారులను అభివృద్ధి చేస్తాం
- భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం పోర్టు వరకు 12 లేన్ల రహదారి నిర్మిస్తున్నాం
- బిల్‌గేట్స్, బిల్‌క్లింటన్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే.. సీఎం రేవంత్ రెడ్డి

## 'రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఈ అంతర్జాతీయ విమానాశ్రయం ఒక మైలురాయి

**– అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం**

**ప్రారంభోత్సవ వేడుకలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ..!**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' (భోగాపురం గ్రీన్ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్) ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా జరిగిన ఈ చారిత్రక ప్రారంభోత్సవ వేడుకలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఈ అంతర్జాతీయ విమానాశ్రయం ఒక మైలురాయిలా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో అతి తక్కువ కాలంలోనే ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ ప్రాజెక్టు పూర్తి కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఈ వేడుకలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**చెప్పిన హామీలన్నింటినీ నెరవేర్చుతున్నాం**

**మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి**



అనంత పురం బ్యూరో ఆగష్టు 01 నేటి శుభోదయ :అనంతపురం నగరంలోని 29వ డివిజన్‌లోని బూత్ నెం. 165 పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి పాల్గొని వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు అందజేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలసి గత రెండేళ్ల లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చైర్ పర్సన్ బల్లా పల్లవి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ అందించే వారని గతంలో రెండు వేల పెన్షన్ ను 3000 రూపాయలు చేసేందుకు ఐదు సంవత్సరాలు పట్టిందని అయితే కూటమి ప్రభుత్వంలో ఒకేసారి 4 వేల రూపాయలు పెన్షన్ ను పెంచడంతోపాటు ప్రతి నెల ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. వికలాంగులకు 6000 పెన్షన్ వికలత్వం 80% పైన ఉన్న వారికి ప్రతినెల 15 వేల రూపాయలు అందించడం జరుగుతోందన్నారు. ఎన్నికలు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలు అన్నింటినీ నెరవేర్చడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అంటూ ప్రజలను మభ్యపెట్టి ప్రజలను అయోమయానికి గురిచేసారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర రాజధాని అమరావతిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అమరావతిని దేశంలో నెంబర్ వన్ రాజధానిగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది తల్లులకు పదివేల కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో క్రియా పరిశ్రమను ఏర్పాటుచేసి వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూ టి రమణ, టిడిపి నాయకులు మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

## 'సీపీఆర్ నేర్చుకోండి.. ప్రాణాలను కాపాడండి..!'

**పిఎంపి అసోసియేషన్ సభ్యులకు బేసిక్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణలో ప్రముఖ వైద్యులు..**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ప్రతి ఒక్కరూ సీపీఆర్ శిక్షణ తీసుకుని ఉంటే అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడే అవకాశం మన చేతుల్లోనే ఉంటుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తూర్పుగోదావరి జిల్లా మేనేజింగ్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ రమణ,కోశాధికారి డాక్టర్ జి మహాలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక రెడ్ క్రాస్ భవనంలో ది పిఎంపి అసోసియేషన్ కోరుకొండ సభ్యులకు బేసిక్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కేవీ రమణ మాట్లాడుతూ.. ప్రస్తుతం వయస్సుతో సంబంధం లేకుండా గుండె సంబంధిత రుగ్మతలతో ప్రాణాలు కోల్పోతున్న వారిని చూస్తున్నామని, అలా గుండె నొప్పి వచ్చిన సమయంలో అంబులెన్స్ వచ్చి ఆసుపత్రికి తీసుకుని వెళ్ళే లోపు ఆ బాధితుడిని రక్షించుటకు చేసే ప్రథమ చికిత్సే సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసాసిటేషన్) అని, గుండెపోటు వచ్చిన వ్యక్తి శ్వాస తీసుకోలేని పరిస్థితిలో ఉంటారు. ఈ నేపథ్యంలో గుండె,మెదడుకు,మిగిలిన అవయవాలకు రక్తప్రసరణ కొనసాగించేందుకు ఛాతీపై ఒత్తిడి తెచ్చి ప్రాణాలను రక్షించేదే సీపీఆర్ ప్రక్రియ అని, ముఖ్యంగా పల్లెల్లో ప్రథమ చికిత్స అందించే పీఎంపీలు సీపీఆర్ పై శిక్షణ పొంది ఉండాలని పేర్కొన్నారు. డాక్టర్ జి మహాలక్ష్మి మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా సీపీఆర్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, దీనిని వివిధ సంస్థలకు సంబంధించిన సిబ్బందికి శిక్షణ ను ఇవ్వడం జరుగుతుందని, ఇది వైద్యులు, వైద్య సిబ్బందే కాదు. సాధారణ ప్రజలు కూడా సీపీఆర్ నేర్చుకుని ఆపదలో ఉన్నవారిని కాపడవచ్చని అన్నారు. దీనికి గాను శిక్షణ పొందిన వారికి ధృవీకరణ పత్రం అందిస్తున్నామని తెలిపారు. ఎమ్సీ సభ్యులు బి పద్మావతి మాట్లాడుతూ.. సేవే లక్ష్యంగా సాగుతున్న శిక్షణ కార్యక్రమం చాలా ఉపయోగకరమైనదని అన్నారు. శిక్షణ పొందిన వారు సీపీఆర్ చేయడం వలన బాధితులకు మేలు జరుగుతుందని అన్నారు. పీఎంపీ జిల్లా అధ్యక్షులు ఎమ్సీ సభ్యులు బళ్ళా శ్రీనివాసరావు, బోను రామకృష్ణ, కోరుకొండ మండల అధ్యక్షులు కుంచే వినోద్, కార్యదర్శి ఎస్ భాస్కర్, కోశాధికారి బీహెచ్ శివకుమార్, ట్రైనర్ గోపాలకృష్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో నిత్యవసరాల సరసకుల పంపిణీ.




గుడివాడ, ఆగష్టు 1 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) నిరుపేద, వికలాంగ మహిళలకు నిత్యావసర సరుకులు అందచేయడం జరిగిందని రోటరీ అధ్యక్షుడు గుళ్ళపల్లి కిరణ్ బాబు అన్నారు. శనివారం స్థానిక నలంద పాఠశాల సమీపంలోని పుట్టపర్తి సాయిబాబా మందిరంలో 40 మంది నిరుపేద, వికలాంగ మహిళలకు నిత్య అవసరాలకు సంబంధించిన కిట్ ను పంపిణీ చేశామన్నారు.రోటరీ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరి కార్యదర్శి గండు నరేష్, పూర్వాధ్యక్షులు యలమంచిలి నాగేశ్వరరావు, సిహెచ్ సూర్యచంద్రరావు, పూర్వ అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేయండి..

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు**



అనంత పురం ఆగష్టు 01 నేటి శుభోదయ :జిల్లా వైద్యాధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు. శనివారం నుండి వారం రోజులపాటు తల్లులలో అమ్మ పాల ప్రాముఖ్యత వివరించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పిలుపు ఇచ్చారు. శనివారం స్థానిక సర్వజన ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాల ప్రారంభోత్సవాన్ని డి ఎం అండ్ హెచ్ ఓ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు గంటలోపు తల్లిపాలు పట్టించాలని, ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని, అది రెండేళ్ల పాటు అనుబంధ ఆహారంతో పాటు కొనసాగించాలని అప్పుడే ఆరోగ్య వంతమైన బిడ్డ పెరుగుదల సాధ్యమవుతుందని దీనితో పాటు తల్లి పాలు అందించడం సహజ గర్భ నిరోధక పద్ధతి అని కూడా వివరించారు. సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ తల్లిపాలు అందించడంలో అనేక అపోహలు, మూఢనమ్మకాలు నవజాతి శిశువుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయటమే కాకుండా శిశు మరణాలు పెరగడానికి కారణమవుతుందన్నారు. జిల్లా సెకండరీ హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ డేవిడ్ సెల్విన్ రాజు మాట్లాడుతూ పసిబిడ్డల సంపూర్ణ ఆహారం తల్లిపాలని చెప్పారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రసన్న భారతి మాట్లాడుతూ చైతన్యం ద్వారా మాత్రమే ప్రతిబిడ్డకు తల్లిపాలు అందించడం సాధ్యమవుతుంది అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సాజిదా బేగం మాట్లాడుతూ 100 శాతం తల్లులు తమ పిల్లలకు పుట్టిన వెంటనే పాలు ఇచ్చే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ హేమలత వైద్యులు సుచిత్ర రవికుమార్ హరిణి శంకర్ నారాయణ, ఉమామహేశ్వరి జిల్లా మాస్ మీడియా అధికారి ఈ. నాగరాజు డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ హెచ్ఈఓ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామాలే లక్ష్యం

**: స్వచ్ఛరథం ఆపరేటర్ చాంద్ బాషా**



యాడికి ఆగష్టు 01 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఆపరేటర్ చాంద్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామీణ ప్రజలకు ప్లాస్టిక్ వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, మూగజీవాల ప్రాణాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. వందల సంవత్సరాలైనా భూమిలో కరగని ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, గాలి కలుషితమవుతున్నాయని పేర్కొన్నారు. మురుగు కాలువలు పూడిపోవడం, ప్లాస్టిక్‌ను కాల్చడం వల్ల ప్రమాదకరమైన విషవాయువులు గాలిలో కలవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.ఆవులు, ఇతర జంతువులు ప్లాస్టిక్ తిని మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ డబ్బాల్లో ఉంచడం వల్ల రసాయనాలు ఆహారంలో కలిసి, దీర్ఘకాలంలో క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులకు దారితీస్తాయని స్పష్టం చేశారు.కావున ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన కోరారు. ఇళ్లలోని ప్లాస్టిక్, కాగితాలు, ఖాళీ సీసాలు, పాత ఇనుము వంటి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా స్వచ్ఛరథం ఆపరేటర్‌కు అప్పగించాలని సూచించారు. అలా ఇచ్చిన వ్యర్థాలకు బదులుగా ప్రజలకు నిత్యవసర సరుకులైన సబ్బులు, పప్పులు, షాంపూలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా ఒకవైపు పర్యావరణ పరిరక్షణ సాధించడమే కాకుండా, మరొకవైపు ప్రజలకు ఆర్థికంగా కూడా మేలు జరుగుతుందని చాంద్ బాషా పేర్కొన్నారు..

## భ్రూణహత్యల నిరోధానికి
## పోలీస్ స్పెషల్ బ్రాంచ్ నిఘా సేవలు వినియో గించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..లిల్**




అనంతపురం బ్యూరో ఆగష్టు 01 నేటి శుభోదయ :భ్రూణ హత్యల నిరోధానికి, నిఘా ఉంచేందుకు స్కానింగ్ సెంటర్ ల మీద ఆరోపణలు విచారించేందుకు పోలీస్ స్పెషల్ బ్రాంచ్ సేవలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో భ్రూణహత్యల నిషేధ చట్టం అమలు కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని (పిసిడిపీఎన్డిటి యాక్ట్, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంకి సంబంధించిన డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ) జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్ సత్యవాణి, ఫోక్సో కోర్ట్ జడ్జి చినబాబు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిసిడిపీఎన్డిటి చట్టం అమలును సమీక్షిస్తూ జిల్లాలో రోజురోజుకు క్షీణిస్తున్న లింగ నిష్పత్తి ఉన్న ఎల్లనూరు, వజ్రకరూరు మండలాల్లో జరిగిన అబార్షన్లు వివరాలను పరిశీలించి, ఆయా మండలాల్లో ప్రత్యేక శ్రద్ధతో అబార్షన్లకు కారణాలను విశ్లేషించాలని, సంబంధిత నివేదిక సమర్పించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వారీగా గుర్తించి అవగాహన శిబిరాలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా కొన్ని మండలాల్లో ఆడ సంతానం తక్కువగా నమోదు అవుతున్న దానికి కారణాలను గుర్తించాలని ఆదేశించారు. నిజంగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ జరిగి అబార్షన్లు జరిగి ఉంటే వివరాలు సేకరించి లింగ నిర్ధారణ జరిగిన స్కానింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ఏ.ఆర్.టి ఒ సరోగసి యాక్ట్ -2021 ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా అమలు చేయాలని ఫోక్సో కోర్ట్ జడ్జి చినబాబు ఆదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లాలో 12 ఏ.ఆర్.టి హాస్పిటల్స్ ఉండగా, ఆయా ఆస్పత్రులను తనిఖీ చేయాలని, ఆయాచోట్ల ఆన్లైన్లో ఫిర్యాదుల నమోదుకు సాఫ్ట్వేర్ అభివృద్ధి చేయాలన్నారు.అనంతరం రెడ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వెట్టిచాకిరి అనేది లోతుగా పాతుకుపోయిన ఒక మోసం, తదితర పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్, ఫోక్సో కోర్ట్ జడ్జి, తదితరులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ కన్వీనర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, గైనకాలజిస్ట్ డా.సుచిత్ర, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు భానుజా, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.రమేష్, జిల్లా మాస్ మీడియా అధికారి ఈ.నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఆరోగ్య విద్యాధికారులు వేణు గోపాల్, విజయ భాస్కర్, వెంకటేశ్వర్లు, న్యాయ సలహాదారు ఆశారాణి, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 14న దేశభక్తి పాటల పోటీలు

**– విజేతలకు ఆగస్టు 15న బహుమతి ప్రదానం**




ఒంగోలు, నేటి శుభోదయ ::: జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ రావు పేట, పోలేరమ్మ గుడి వద్ద ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆగస్టు 14వ తేదీ ఉదయం 10 గంటలకు దేశభక్తి పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే. సురేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. శ్రీనివాసులు సంయుక్త ప్రకటనలో తెలిపారు.పాఠశాల స్థాయి మరియు కళాశాల స్థాయి అనే రెండు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దేశభక్తి గేయాలపై ఆసక్తి కలిగిన విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ పేర్లను ముందస్తుగా నమోదు చేసుకోవడానికి 9701296662 లేదా 9701256662 నంబర్లను సంప్రదించాలని సూచించారు.పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి ఆగస్టు 15వ తేదీన కళాశాల ప్రాంగణంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఘనంగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశభక్తిని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## అచ్యుతాపురం, గుమ్మళ్లదొడ్డిలో
## ఘనంగా 'కంబాల కానుక.. వనితల వేడుక...!!

**– 1,650 మంది మహిళలకు పట్టు చీరలు పంపిణీ**

**చేసిన రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు..**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);గోకవరం మండలం అచ్చుతాపురం, గుమ్మళ్ళదొడ్డి గ్రామాలలో శుక్రవారం రాత్రి నిర్వహించిన కంబాల కానుక వనితల వేడుక పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు తొలిత ఆయా గ్రామాల మహిళలు హారతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువత అభిమానులు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. ఆయా గ్రామాలలోని ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల నుంచి కులమతాలకు అతీతంగా మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివారావు మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా మహిళలకు ఉచితంగా పట్టు చీరలను అందించేలాగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదని, వారిని గౌరవించుకోవడం మన బాధ్యతని అన్నారు. కులమతాలకు అతీతంగా జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం, మూడు నియోజకవర్గాల్లో తమ సేవలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదం, సహకారంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని వెల్లడించారు. పట్టు చీరల పంపిణీ కార్యక్రమానికి గ్రామాలలో మహిళాల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. అనంతరం అచ్చుతాపురం గ్రామంలో 730 మంది మహిళలకు, గుమ్మళ్ళ దొడ్డి గ్రామంలో 920 మంది మహిళలకు ఉచితంగా పట్టు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## ఇలపర్రు రూటులో బస్సుల కొరతపై
## ఎమ్మెల్యే రాముకు విద్యార్థుల ఫిర్యాదు

**–ఎమ్మెల్యే రామును కలిసి సమస్యను వివరించిన కళాశాలల విద్యార్థులు**

**–అదనపు సర్వీసు నడపాలని...ఆర్టీసీ ఆర్ఎంకు సూచించిన ఎమ్మెల్యే**



గుడివాడ, ఆగష్టు 1 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) నేటి యువతరం సమస్యలపై చైతన్యం కలిగి ఉండడం శుభపరిణామం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. గ్రామాల అభివృద్ధిలో కూడా విద్యార్థులు ఇదే చైతన్యంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.నందివాడ మండలం ఇలపర్రు నుండి గుడివాడకు వచ్చే ఆర్టీసీ బస్సుల కొరతతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తక్షణం స్పందించారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు శనివారం ఉదయం గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యను విన్నవించారు. ఇలపర్రు టు గుడివాడ రూటులో ఉదయం వేళ ఒకే సర్వీస్ ఉండటంతో బస్సులో నిలబడేందుకు కూడా స్థలం లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని స్టాపుల్లో బస్సులు ఆపకపోవడంతో కాలేజీలకు సమయానికి వెళ్లలేకపోతున్నామని వాపోయారు. గతంలో డిపో అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.విద్యార్థుల సమస్యను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము వెంటనే ఆర్టీసీ ఆర్ఎం తో ఫోన్ లో మాట్లాడారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఇలపర్రు రూటులో స్టూడెంట్స్ స్పెషల్ సర్వీస్ నడపాలని, లేదా ఉదయం, సాయంత్రం రెండు సర్వీసులు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విద్యార్థులతో మాట్లాడుతూ "రద్దీగా ఉన్న ఆ బస్సులో ప్రయాణించేది కూడా మీ కుటుంబ సభ్యులే అనే విషయాన్ని గుర్తించాలన్నారు.మీరు లేవనెత్తిన సమస్యను వారం రోజుల్లో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.ఇంత చైతన్యవంతంగా సమస్యపై స్పందించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ చైతన్యం కేవలం బస్సు సమస్యకే కాదు గ్రామంలో పరిశుభ్రత, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల్లో కూడా ఉండాలన్నారు. గ్రామస్తులకు కూడా మీరు అవగాహన కల్పించాలి" అని సూచించారు.ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నేరుగా తనను గానీ, అధికారులను గానీ సంప్రదించి పరిష్కరించుకోవాలని, బాగా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎమ్మెల్యే రాము విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యే రాముకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల సమస్యపై తక్షణం స్పందించిన ఎమ్మెల్యే చర్యలపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, దానేటి సన్యాసిరావు, మాజీ సర్పంచ్ లు మసిముక్కు వేణుగోపాల్, సింగాల రాధాకృష్ణ వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జలదిగ్బంధంలో 40 గ్రామాలు

**చింతూరు– వీఆర్పురం మండలాల మధ్య స్తంభించిపోయిన రాకపోకలు**



చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు మండలం లో గత నాలుగు రోజులు గా కురుస్తున్న వర్షాలకు శబరి, గోదావరి, పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో సోకిలేరు, కుయగూరు వాగు ఎగపోటు గురవడం తో చింతూరు మండలానికి, వి ఆర్ పురం మండలానికి రాకపోకలు స్తంభించాయి. చింతూరు మండలం లోని కల్లేరు, ముకునూర్, పెదసీతన పల్లి, ఎ జి కోడేరు, వెంకన్నగూడెం,రామవరం, చింతరేవు పల్లి తదితర పంచాయతీ ల లోని సుమారు 40 గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి.ఎగపోటుకు గురవడం తో జమాయిల్ తోటలు ముంపుకు గురయ్యాయి.ఇది ఇలా ఉండగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చింతూరు విఆర్ పురం కూనవరం మండలాల్లో విస్తృతంగా పర్యటించి ముంపుకు గురైన గ్రామాల్లో మంచినీటి సౌకర్యం, నిత్యావసర వస్తువుల సౌకర్యాలను కలగజేయాలని యూనిట్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తున్నారు.ఫ్లడ్ డ్యూటీ లో వున్న అధికారులు వరద పరిస్థితి ని ఎప్పటికప్పుడు సమీక్షించాలని కోరారు.



## జన హృదయ నేత బ్రహ్మారెడ్డికి ఘన స్వాగతం..!

మాచర్ల ఇంటింటి ప్రచారంలో పోటెత్తిన ఆదరణ..!



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి ఆగస్టు 1 ; నేటి శుభోదయ: ఒకవైపు ఇంటింటికీ సంక్షేమం, మరోవైపు వీధుల్లో కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూస్తున్న ప్రజలు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిందుకు ఇంటింటికీ వస్తున్న ఎమ్మెల్యే జూలకంటి ఘన స్వాగతం పలుకుతున్నారు. శనివారం పట్టణంలోని 12,22,24,25 వార్డుల్లో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం.., ప్రతి ఇంటికీ జూలకంటి కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వార్డులోని మహిళలు హారతులతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించి, రాష్ట్రంలో,నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ నగదును లబ్ధిదారులకు అందజేసి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ వేణుబాబు, హౌసింగ్ ఏఈ మరియదాసు, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ యాదవ్, పార్టీ నాయకులు మద్దిగపు వెంకటరామిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, బృంగా రమణ, కొమెర అనంత రామయ్య, రెడ్యానాయక్, వజ్రం నాయక్, మంజుల వెంకటేశ్వర్లు, ముంజుల అంజి, అడవి రాముడు, శాంతి,నాగమణి, అనురాధ, దుర్గా,లక్ష్మీ, బత్తుల నీలం రాజు, దేరంగుల దాసరయ్య, ఓర్సు నీలం రాజు, కొమెర శ్రీను, బత్తుల దుర్గారావు, బత్తుల మల్లిఖార్జున,బత్తుల వెంకటేశ్వర్లు, దేరంగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎంపీ, ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన..!

## -రూ 7.49 కోట్ల నిర్మాణాలకు ప్రారంభోత్సవం..!

రూ. 1. 93 కోట్లకు శంకుస్థాపనలు..



మాచర్ల : ఆర్ సి ఇంచార్జ్ ఆగస్టు 1 ; నేటి శుభోదయ :నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం సుడిగాలి పర్యటన చేయనున్నట్లు శాసన సభ్యుల వారి కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. రెంటచింతల,వెల్దుర్తి,మాచర్ల మండలాల పరిధిలో దాదాపు రూ. 7.49 కోట్ల నిధులతో నిర్మించిన పలు భవనాలకు జరిగేప్రారంభోత్సవాల్లో పాల్గొంటారని పేర్కొంది. అలానే రెంటచింతల మండలం పరిధిలోని గోలి గ్రామంలో రూ. 1.93 కోట్ల నిధులతో నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసి, అనంతరం రెంటాల గ్రామంలో టిడిపి వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు గారి నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించింది.

## సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

-పెండింగ్ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి



మచిలీపట్నం, ఆగస్టు 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12వ తేదీ (రెండవ శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి ఒక ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అన్ని న్యాయస్థానాల పరిధిలో ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఇందులో సివిల్ కేసులు, రాజీకి వీలైన క్రిమినల్ కేసులు, ఎక్సైజ్‌కు సంబంధించిన రాజీ కేసులు తదితర వివిధ రకాల కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.వ్యాజ్యదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా సమయం, వ్యయం ఆదా కావడంతో పాటు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ప్రజలు ఈ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి చేశారు.

## నింగికేగిన గాన కోకిలలకు ఘన సంగీత నివాళి

- ఎస్ జానకి, కే జమునారాణి అమర గీతాలతో అలరించిన సినీ సంగీత విభావరి




ఒంగోలు, నేటి శుభోదయ ::: ది ప్రకాశం జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో, సమాఖ్య అధ్యక్షులు ఎస్.కే. బాబు నేతృత్వంలో నింగికేగిన గాన కోకిలలు పద్మభూషణ్ ఎస్. జానకి మరియు కే. జమునారాణి గార్లకు నివాళిగా నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆదివారం స్థానిక సి.వి.ఎన్. రీడింగ్ రూమ్ కళా వేదికపై అత్యంత వైభవంగా జరిగింది.ఆగస్టు 1వ తేదీ శనివారం సాయంత్రం చల్లని వాతావరణంలో నిర్వహించిన ఈ సంగీత కార్యక్రమంలో జానకి, జమునారాణిలు ఆలపించిన ఎన్నో మధుర గీతాలను గాయని గాయకులు హృద్యంగా ఆలపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. యుగళ గీతాలు, మధుర స్వరాలు, హుషారైన సంగీతం కలగలిసి సభను సంగీతామృతంతో నింపాయి.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్. సుకుమార్, కార్యదర్శి సింగర్ ఎ. మనోహర్ ఆధ్వర్యంలో ఎన్. పాండురంగనాథం, బ్రహ్మానాయుడు, సి.హెచ్. మారుతి, పి. జయరాజ్, యు. కోటేశ్వరరావు, కె. సుబ్బారావు, పి. చంద్రశేఖర్, సి.హెచ్. సుధీర్ బాబు, కె. రాఘవయ్య, వసంతరావు, కోదండరామ, కె. మధు, అనంతలక్ష్మి, డా. చల్లా నాగేశ్వరమ్మ, టి. శ్రీదేవి, రాజకుమారి, లక్ష్మీ తులసి, శేషారత్నం, డి. నిర్మల, యశోద, ఉషారాణి తదితరులు శతాధిక సినీ గీతాలను ఆలపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎస్. జానకి గారు ఆలపించిన "సిరిమల్లె పువ్వల్లే నవ్వు", "పగలే వెన్నెల", "గున్న మామిడి కొమ్మమీద", "నేడే తెలిసింది", "మౌనమేలనోయి", "వేణువై వచ్చాను", "ప్రియతమా నా హృదయమా", "అబ్బనీ తియ్యనీ దెబ్బ", "నవమి నాటి వెన్నెల", "మాటే మంత్రము", "ఓ పాపా లాలీ", "కీరవాణి", "జల్లంత కవ్వింత", "సుందరి నీవే", "ప్రియ రాగాలే", "మనసా తుళ్ళిపడకే", "అందాలలో అహో మహోదయం", "కుకుకూ కోకిల రావే", "జీవనవాహిని పావని" వంటి ఎన్నో మధుర గీతాలు సభలో మార్మోగాయి.అలాగే కే. జమునారాణి ఆలపించిన "అంతా భ్రాంతియేనా", "ముక్కుమీద కోపం", "పద పదవే వయ్యారి గాలిపటమా", "నాగమల్లి కోనలోన" వంటి పాటలను కళాకారులు ఆలపించగా ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో సి.వి.ఎన్. కళా ప్రాంగణం మారుమ్రోగింది.కార్యక్రమంలో పాల్గొన్న శ్రోతలు తమకు నచ్చిన గాయని గాయకులను నగదు ప్రోత్సాహకాలతో అభినందించి మరింత ఉత్సాహపరిచారు.అంతకుముందు స్వర్గీయ సినీ నేపథ్య గాయనిమణులు పద్మభూషణ్ ఎస్. జానకి మరియు కే. జమునారాణి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి, వారి విశిష్ట సినీ సంగీత ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమంలో ముందుగా చిన్నారులు చెక్క శ్రియ, దర్శి ప్రియ పాడిన అన్నమయ్య రామదాసు కీర్తనలు శ్రోతల ప్రశంసలను అందుకున్నాయి.కార్యక్రమానికి బి. ఇర్మియా, వి. ఆదాము, ఎన్. సుకుమార్, ఎన్. పాండురంగనాథం, నాగేంద్ర బాబుల ఆర్కెస్ట్రా మరింత శోభను చేకూర్చగా, మదన్ అక్షయ ఆడియో అందించిన నాణ్యమైన ధ్వని వ్యవస్థ, లైటింగ్ ఏర్పాట్లు సభను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాయి.

# అంపాపురంలో '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి సంక్షేమం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

-అవ్వాతాతలు, దివ్యాంగులకు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

యార్లగడ్డ-గన్నవరం నియోజకవర్గంలో 40,608 మందికి ప్రతి నెల రూ.17.39 కోట్ల పింఛన్లు అందుతున్నాయన్న యార్లగడ్డ

-గ్రామంలో ఆరోగ్య పరీక్షలు నత్తనడకన సాగడంపై అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే

-భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు గేమ్ ఛేంజర్‌గా మారుతుందని వ్యాఖ్యలి)

-ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే యార్లగడ్డ హామీ



గన్నవరం, ఆగస్టు 1( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం అంపాపురంలో శుక్రవారం నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి సంక్షేమం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలోని అవ్వాతాతలు, దివ్యాంగుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారుల గడప వద్దకే పింఛన్లు అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు నేరుగా పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. అంపాపురం గ్రామంలో సుమారు రూ.7.80 లక్షల పింఛన్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో 40,608 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.17.39 కోట్లు, కృష్ణా జిల్లా వ్యాప్తంగా 2.29 లక్షల మందికి రూ.100.83 కోట్ల పింఛన్లు అందుతున్నాయని వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, జల్ జీవన్ మిషన్ కింద రూ.70 లక్షలతో వాటర్ ట్యాంక్, పైప్‌లైన్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పథకం కింద విద్యుత్ సరఫరా మెరుగుదలకు అవసరమైన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని చెప్పారు. రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన ఎనిమిది గోకుల షెడ్లు గ్రామ పశుసంపద అభివృద్ధికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామంలో ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసిన ఎమ్మెల్యే, రక్త పరీక్షల నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో 1,124 మంది జనాభా ఉండగా కేవలం 105 మందికే పరీక్షలు నిర్వహించడం సరికాదని అధికారులను ప్రశ్నించారు. ఆరోగ్య పరీక్షలను వేగవంతం చేసి ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించిన ఆయన, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను వేగవంతం చేస్తోందన్నారు. ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కానుందని, అది రాష్ట్ర అభివృద్ధికి కీలక మలుపు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సుంకర రాజా వేణుగోపాల్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి మల్పూరి సాయి కళ్యాణి, నాగార్జునసాగర్ లెఫ్ట్ మెయిన్ కెనాల్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్నా, అరుమళ్ల కృష్ణారెడ్డి, ముమ్వా వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బజారు వెంకటేశ్వరరావు, అన్నే శ్రీనివాసరావు, యాళ్ల శ్రీధర్, కలపాల కుమార్, ఆర్నేపల్లి సూరిబాబు, కోడె రేవంత్, ముమ్వా వేణుగోపాల్, రాజబోయిన శివాజీ, గండికోట సీతయ్య, చిన్నాల లక్ష్మీనారాయణ, కొమ్మారెడ్డి రాజేష్, లంకా అజయ్, కొల్లూరు చంద్రకాంత్, కర్రా ప్రసాద్ పాల్, నక్కా ప్రసాద్, అట్లూరి శ్రీనివాసరావు, లంకా కృష్ణకిషోర్, నళినీకాంత్, కొండేటి నాగరాజు, రాజులపాటి నాగరాజు, కొల్లి చందు, నిమ్మకూరి మహేష్, సింహాచలం, కోడె చౌదరి,చాలగుల్ల సందీప్, కొమ్మినేని బాబీ, గరికపాటి వెంకటేశ్వరరావు, కంచర్ల సూర్యతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు....



## రైతులతో ముచ్చటించిన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి



అనంతపురం ఆగస్టు 01 నేటి శుభోదయ :అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్‌ను చైర్ పర్సన్ బల్లా పల్లవి శనివారం సందర్శించారు. రైతులతో కలిసి ఉచిత భోజన కార్యక్రమంలో పాల్గొని, వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ప్రతి శనివారం రైతులకు అందించే భోజన సదుపాయం ఎలా ఉంటుంది అని రైతులతో చైర్ పర్సన్ బల్లా పల్లవి అడిగి తెలుసుకున్నారు. రైతులతో చైర్ పర్సన్ మాట్లాడినప్పుడు గత 25 సంవత్సరాల నుంచి మార్కెట్కు వస్తున్నామని అయితే ఏ చైర్మన్ కూడా ఇలాంటి వసతులు కల్పించలేదని మీరు మహిళ అయినప్పటికీ రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ మాకు మౌలిక వసతులు కల్పిస్తున్నారని రైతులు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. మీలాంటి సమర్థవంతమైన నాయకురాలు ఉంటే మాకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బల్లాపల్లవి వ్యాపారస్తులతో, రైతులతో మాట్లాడారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం



మాచర్ల రూరల్: ఆగస్టు 1; నేటి శుభోదయ: మాచర్ల మండలం కొప్పునూరు గ్రామం చర్చి దగ్గర...ఎస్సీ కాలనీ నందు మాచర్ల తహసిల్దార్. బి. కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్.ఐ అనిల్ కుమార్ అధ్యక్షతన ఈ యొక్క కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది...ఈ కార్యక్రమానికి దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు. పేరు పోగు జార్జి మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు తన హక్కును తెలుసుకోవాలి స్వేచ్ఛ, సమానత్వం, జీవించే హక్కు, భారత రాజ్యాంగం అంటరానితనం కుల వివక్ష ను నిర్మూలించడానికి పౌర హ క్కుల మీద అవగాహన చేసుకొని సమాజంలో అందరూ సమానమైన ని ఆత్మగౌరవంతో జీవించాలని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే.థామస్ వెయిట్ రాసిన మానవ హక్కులను పుస్తకానికి ప్రేరేపితు లై ఈ సమాజంలో ఉన్న అసమానతలను కుల వివక్షను ఎదుర్కొనటానికి విద్య ద్వారానే సమాజంలో ఉన్నతమైన విలువలువస్తాయని అన్నారు.. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో అంటరానితనాన్ని కులవ్యవస్థని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ పౌరహక్కుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతినెల చివరి రోజున దళితవాడలో ప్రభుత్వం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని,అంటరానితనం నేరమని, రెండు గ్లాసుల పద్ధతి ఉండకూడదని, చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, అలాగే ప్రతి ఒక్కరు పౌర హక్కుల పై అవగాహన పెంపొందించుకొని సమాజంలో ఆత్మగౌరవంతో బ్రతకాలని అన్నారు.విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని తల్లిదండ్రులు తమ పిల్లలను చక్కగా చదివించాలని మాచర్ల ఆర్ఐ అనిల్ కుమార్ తెలియజేశారు. . శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయప్రజా హక్కుల పరిరక్షణసమితి వ్యవస్థాపకులు. గురజాల అప్పారావు . భవన నిర్మాణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు య రసాని జకరయ్య..పలు సమస్యలు ఆర్. ఐ.దృష్టికి తీసుకురాగా ఈ సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్ఓ నందా. వీఆర్ఏ. గ్రామ పెద్దలు దళిత కాలనీ ప్రజలు పాల్గొన్నారు....



## "దివ్యాంగుల సంక్షేమానికి సమాజం తోడ్పడాలి ఎమ్మెల్యే బొలిశెట్టి"



స్వర్ణ తాడేపల్లిగూడెం ఆగస్టు 1. (అవినాష్ మారంపూడి నేటి-శుభోదయ)::: దివ్యాంగుల సంక్షేమానికి సమాజం తోడ్పాటు అందించాలని ప్రజల భాగస్వామ్యం తోనే అభివృద్ధిసాధ్యపడుతుందని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ఒక్కటే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే బొలిశెట్టి తన సొంత నిధులతో దివ్యంగులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో ప్రస్తుతం 57 మంది వికలాంగులకు పెన్షన్ అందజేస్తుండగా, అందులో 34 మందికి తానే వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేస్తున్నట్లు చెప్పారు. మిగిలిన లబ్ధిదారులకు పాలూరి వెంకటేశ్వరరావు, స్వరాజ్యలక్ష్మి, గొర్రెల శ్రీధర్, దువ్వా శీను, బొద్దు సాయిబాబా, కేతిరెడ్డి రాంబాబు, యు. శ్రీనివాస్, రూరల్ సీఐ పట్టాభి రామయ్య,వాడపల్లి సుబ్బరాజు, ఎంఆర్వో ఎం. సునీల్ కుమార్, ఈతకోట తాతాజీ, పాలూరి భూపాల్, కొవ్వూరు లక్ష్మారెడ్డి, సిద్ధా వీర్రాజు, ఎలక్ట్రికల్ డీఈ నరసింహమూర్తి, గుండుపల్లి రాంబాబు తదితరులు తమ వంతు సహాయం అందిస్తున్నారని వివరించారు. బదిలీ అయినప్పటికీ రూరల్ సీఐ పట్టాభి రామయ్య ఆర్థిక సహాయం కొనసాగిస్తున్నారని ప్రశంసించారు.ప్రభుత్వ అధికారులు కూడా దివ్యాంగుల సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఏటా పెన్షన్ల కోసం 10వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని, సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు ఒక్కొక్కరు ఒక్కో నిరుపేదను ఆదుకుంటే ప్రభుత్వంపై భారం తగ్గడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలకు మరిన్ని నిధులు కేటాయించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.తాను ఎవరినీ విరాళాలు ఇవ్వాలని కోరలేదని, ముందుగా తానే సహాయం చేయడంతో పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని తెలిపారు. తాడేపల్లిగూడెంను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజల భాగస్వామ్యంతో జూనియర్ కళాశాల, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధి, టౌన్ హాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు, అధికారులు, మిత్రులు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలు, హోదాలకు అతీతంగా అందరూ ఒక కుటుంబంలా కలిసి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తనకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. తాడేపల్లిగూడెంను రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపే దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాలూరు వెంకటేశ్వరరావు, బొద్దు సాయిబాబా, పసల కొండ, జగత్ సోమశేఖర్, పుల్లా బాబి, కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే తొలి దాన్ వీర్ దాతగా కొల్లి

పెదపారుపూడి, ఆగస్టు 1( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తాను పుట్టిపెరిగిన



స్వంత గ్రామ పంచాయతీకి రూ. 79,400 విలువ చేసే డెస్క్ టాప్ కంప్యూటర్ విత్ యుపిఎస్ అండ్ ప్రింటర్ అందజేయడానికి మేరీ పంచాయత్ యాప్ లో ఆర్డర్ చేయడం ద్వారా రాష్ట్రం లోనే తొలి దాతగా కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం భూషణగుళ్ల కు చెందిన కొల్లి శ్రీనివాసరావు నిలిచారు.

కేంద్రప్రభుత్వ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ గ్రామ పంచాయతీలను బలోపేతం చెయ్యడానికి డిజిటల్ సేవలు ప్రజలకు చేరువచేయడానికి కొత్తగా ప్రవేశపెట్టిన దాన్ వీర్ ప్రోగ్రామ్ క్రింద రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ కృష్ణ తేజ శుక్రవారం ఈ పథకం ప్రారంభించగా కొల్లి శ్రీనివాసరావు మొట్ట మొదటి దాన్ వీర్ గా నిలిచారు.

ఈ మేరకు మండల డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. తన దాతృత్వ హృదయముతో స్పందించి రాష్ట్రస్థాయిలో మండలానికి ఈ ఘనత ను కట్టబెట్టిన కొల్లి శ్రీనివాసరావుకి..

ఈ పథకం యొక్క ఆచరణపై చక్కటి నిర్దేశకత్వం ద్వారా ప్రోత్సహించిన కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి కార్యాలయ సిబ్బందితో పాటు భూషణగుళ్ల పంచాయతీ అభివృద్ధి అధికారి టీవీఎస్ఆర్కే ప్రసాద్ ను అభినందిస్తున్నట్టు వంగా శ్రీనివాస్ తెలిపారు.

# ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేతుల మీదుగా భోగాపురంలోని అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం

**ప్రాంతీయ మరియు ప్రపంచ అనుసంధానాన్ని మెరుగుపరచేందుకు "గేట్వే ఆఫ్ ది ఈస్ట్" గా రూపొందించబడింది. ఆర్థిక వృద్ధి,పర్యాటకం,ఉపాధి కల్పన,ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని అంచనా. జీఎంఆర్ ఎయిర్పోర్ట్స్ అభివృద్ధి చేసిన 3వ గ్రీన్ఫీల్డ్ విమానాశ్రయం;ప్రపంచవ్యాప్తంగా జీఎంఆర్ ఎయిర్పోర్ట్స్ లిమిటెడ్ నిర్వహించనున్న 7వ విమానాశ్రయం.నిర్ణీత షెడ్యూల్ కంటే ముందుగానే పూర్తయింది 2026 ఆగస్టు 17 నుంచి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి."పరవా మీను" ఆకృతిని స్ఫూర్తిగా తీసుకుని ఆంధ్రప్రదేశ్ సంస్కృతి,వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపకల్పన.**





విశాఖపట్నం,ఆగస్టు 1(నేటి శుభోదయ):భోగాపురంలో ఉన్న అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం పేరుతో ఉన్న విశాఖ విమానాశ్రయాన్ని గౌరవనీయ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు.ఇది భారతదేశ విమానయాన మౌలిక సదుపాయాల ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవడంతో పాటు,ఆంధ్రప్రదేశు ్ కీలక ఆర్థిక,అనుసంధాన కేంద్రంగా మరింత బలోపేతం చేసింది.సుమారు 2,200 ఎకరాల విస్తీర్ణంలో జీఎంఆర్ ఏరో ఆధ్వర్యంలోని అనుబంధ సంస్థ జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ విధానంలో,డిజైన్-బిల్డ్-ఫైనాన్స్-ఆపరేట్-ట్రాన్స్ఫర్ మోడలపై ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసింది. నిర్ణీత గడువు కంటే పలుమాసాల ముందుగానే నిర్మాణాన్ని పూర్తి చేసిన ఈ విమానాశ్రయంలో 17 ఆగస్టు 2026 నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి.గేట్వే ఆఫ్ ది ఈస్ట్,దేశ నిర్మాణానికి ఉత్ప్రేరకం వ్యూహాత్మకంగా కీలక ప్రాంతంలో ఉన్న విశాఖ విమానాశ్రయం,ఉత్తర ఆంధ్రప్రదేశ్,దాని తీర ప్రాంతం, అలాగే దక్షిణ ఒడిశాకు మెరుగైన అనుసంధానాన్ని అందించే తూర్పు ప్రాంతానికి ప్రవేశ ద్వారం (గేట్వే ఆఫ్ ది ఈస్ట్) ఆవిష్కరించబడింది.విశాఖ విమానాశ్రయం సమీపంలో మైక్రోసాఫ్ట్,గూగుల్,రిలయన్స్ తదితర ప్రముఖ సంస్థలు డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు ప్రకటించడంతో,విశాఖపట్నం తూర్పు భారతదేశ ఆర్థిక రాజధానిగా ఎదిగే దిశగా వేగంగా ముందుకు సాగుతోంది.ఈ నేపథ్యంలో విమానాశ్రయం ఆర్థికాభివృద్ధి,పర్యాటకం,ఉపాధి కల్పన,సమగ్ర సామాజిక-ఆర్థిక పురోగతికి కీలక ప్రేరక శక్తిగా నిలవనుంది.ఆధునిక,బలమైన మౌలిక వసతుల ద్వారా 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు ఇది తోడ్పడనుంది.ఈ విమానాశ్రయం వాణిజ్యం, ఎగుమతులు,పెట్టుబడులకు ఊతమివ్వడంతో పాటు ఆంధ్రప్రదేశ్లోని అపారమైన పర్యాటక అవకాశాలను మరింతగా విస్తరించనుంది.డేటా సెంటర్లు,తయారీ పరిశ్రమలు,లాజిస్టిక్స్, సాంకేతిక రంగాల్లో పెరుగుతున్న పెట్టుబడులతో విశాఖపట్నం దేశంలోని ప్రముఖ ఆర్థిక కేంద్రంగా మరింత బలోపేతం కానుంది.అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం జీఎంఆర్ ఎయిర్పోర్ట్స్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన మూడో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం కాగా,ఢిల్లీ,హైదరాబాద్,గోవా,ఇండోనేషియాలోని మెడాన్,ఫిలిప్పీన్స్ లోని మాక్టాన్-సెబూ,నాగ్పూర్ తరువాత జీఎంఆర్ గ్రూప్ నిర్వహిస్తున్న ఏడో విమానాశ్రయం.భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులను సమర్థవంతంగా,నిర్ణీత గడువుకంటే ముందుగానే పూర్తి చేయడంలో జీఎంఆర్కు ఉన్న విశ్వసనీయతను ఈ ప్రాజెక్టు మరోసారి చాటిచెప్పింది.ఈ సందర్భంగా జీఎంఆర్ ఎయిర్పోర్ట్స్ లిమిటెడ్ బిజినెస్ చైర్మన్ జి.బి.ఎస్.రాజు మాట్లాడుతూ.."విమానాశ్రయాలు ఆర్థికాభివృద్ధికి శక్తివంతమైన చోదక శక్తులు. పర్యాటకం, వాణిజ్యం, కార్గో, విమానయాన అనుబంధ పరిశ్రమల్లో అపార అవకాశాలను సృష్టించే దీర్ఘకాలిక దృష్టితో విశాఖ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేశాం.ఈ విమానాశ్రయం భారత తూర్పు ప్రాంతానికి ప్రధాన ప్రవేశ ద్వారంగా అవతరించి,రాబోయే దశాబ్దాల పాటు పెట్టుబడులు,ఉపాధి అవకాశాలు,ప్రాంతీయ అభివృద్ధికి కీలక కేంద్రంగా నిలుస్తుందని మేము విశ్వసిస్తున్నాం," అని అన్నారు.జీఎంఆర్ గ్రూప్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఐ.ప్రభాకర్ రావు మాట్లాడుతూ.."విశాఖ విమానాశ్రయం విజయవంతంగా పూర్తవడం వెనుక వేలాది మంది నిపుణుల అంకితభావం,కృషి,నైపుణ్యం ఉన్నాయి.ఆధునిక రూపకల్పన,అత్యాధునిక సాంకేతికత,సుస్థిరత సూత్రాలను సమన్వయం చేస్తూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ విమానాశ్రయాన్ని నిర్మించాం.ఇది ప్రయాణికులు,వ్యాపార సంస్థలు,స్థానిక సమాజానికి తరతరాల పాటు సేవలందించే మౌలిక సదుపాయంగా నిలుస్తుంది," అని పేర్కొన్నారు.జీఎంఆర్ ఎయిర్పోర్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,చీఫ్ ఇన్నో వేషన్ ఆఫీసర్ ఎస్ కే కిషోర్ మాట్లాడుతూ.. "విశాఖ విమానాశ్రయం భారతదేశంలో తదుపరి తరం విమానాశ్రయ మౌలిక వసతులకు ప్రతీకగా నిలుస్తుంది.సాంకేతికత,సుస్థిరత,ప్రయాణికుల అనుభవానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ దీన్ని నిర్మించాం.అత్యుత్తమ కార్యనిర్వహణ సామర్థ్యాన్ని, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన సదుపాయాలను సమన్వయం చేసిన ఈ ప్రపంచ స్థాయి విమానాశ్రయం ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యాలకు తోడ్పడటమే కాకుండా,భారత విమానయాన రంగాన్ని మరింత బలోపేతం చేస్తుంది," అని తెలిపారు.జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కన్వబ్బీర్ సింగ్ కల్రా మాట్లాడుతూ.."అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం అనేది మా బృందాలు,భాగస్వామ్య సంస్థల సమిష్టి కృషి,ఇంజినీరింగ్ నైపుణ్యం,అచంచలమైన నిబద్ధతకు ప్రతిఫలం.నిర్ణీత గడువుకంటే ముందుగానే నిర్మాణాన్ని పూర్తి చేసిన ఈ విమానాశ్రయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించాం. ప్రయాణికులకు అత్యుత్తమ, సులభమైన ప్రయాణ అనుభవాన్ని అందించడంతో పాటు, వాణిజ్యం, పర్యాటకం, లాజిస్టిక్స్, పెట్టుబడుల రంగాల్లో ప్రాంతీయ అభివృద్ధికి ఇది బలమైన వేదికగా నిలుస్తుంది.త్వరలో వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రపంచ స్థాయి కార్యనిర్వహణ,భద్రత,సుస్థిరత,సేవా ప్రమాణాలను అందించడంపైనే మా దృష్టి ఉంటుంది.తూర్పు భారతదేశానికి ప్రాధాన్య ప్రవేశ ద్వారంగా విశాఖ విమానాశ్రయాన్ని తీర్చిదిద్దడంతో పాటు,ఆంధ్రప్రదేశ్ దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధికి ఇది కీలక చోదకశక్తిగా మారేలా కృషి చేస్తాం," అని అన్నారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు స్థానికంగా కనిపించే 'పరవా మీను' ఆకృతిని స్ఫూర్తిగా తీసుకుని రూపకల్పన చేసిన సమగ్ర ప్రయాణికుల టెర్మినల్, ఆంధ్రప్రదేశ్ సంస్కృతి,వారసత్వాన్ని ప్రతిబింబించేలా నిర్మించబడింది.77,342 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ టెర్మినల్ ప్రారంభ దశలో ఏటా 60 లక్షల (6 మిలియన్) ప్రయాణికులను నిర్వహించే సామర్థ్యాన్ని కలిగి ఉండగా,భవిష్యత్తులో దీనిని ఏటా 4 కోట్ల (40 మిలియన్) మందికి పైగా ప్రయాణికులను నిర్వహించే స్థాయికి విస్తరించవచ్చు.ప్రయాణికులకు వేగవంతమైన,సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు సెల్ఫ్-సర్వీస్ సదుపాయాలు,ఈ-గేట్లు అత్యాధునిక బ్యాగేజీ నిర్వహణ వ్యవస్థలు వంటి ఆధునిక సౌకర్యాలను టెర్మినల్లో ఏర్పాటు చేశారు.ఈ టెర్మినల్ గంటకు 275 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులను తట్టుకునేలా నిర్మించబడగా,ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్ గంటకు 295 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులను సైతం తట్టుకునేలా రూపకల్పన చేయబడింది.సాంకేతికతకు ప్రాధాన్యం ఇస్తూ స్మార్ట్ ఎయిర్పోర్ట్ వ్యవస్థలు,డిజియాత్ర సమీకరణ,కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రయాణికుల సేవలు,అలాగే విమానాశ్రయ కార్యకలాపాలపై తక్షణ సమాచారాన్ని,ముందస్తు విశ్లేషణలను అందించే ఎయిర్పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా అత్యాధునిక నిర్వహణ వ్యవస్థలను అమలు చేశారు.విమానాశ్రయ ఎయిర్సైడ్ మౌలిక సదుపాయాల్లో 3,800 మీటర్ల పొడవైన కోడ్ 4జు రన్వే,సమాంతర టాక్సీ,ర్యాపిడ్ ఎగ్జిట్ టాక్సీవేలు,18 ఎయిర్ క్రాఫ్ట్ స్టాండ్స్,అలాగే 55 మీటర్ల ఎత్తైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్ ఉన్నాయి.ఇవి సమర్థవంతమైన విమాన కార్యకలాపాలతో పాటు భవిష్యత్ విస్తరణ అవసరాలను కూడా సమర్థంగా తీర్చగలవు.సుస్థిర అభివృద్ధి -భవిష్యత్ దిశగా మరో అడుగు పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ,ఇంధన సామర్థ్యాన్ని పెంచే వ్యవస్థలు,గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలు,సహజ కాంతిని విస్తృతంగా వినియోగించే రూపకల్పన,అలాగే 5 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ద్వారా ఈ విమానాశ్రయాన్ని సుస్థిర అభివృద్ధి సూత్రాలకు అనుగుణంగా నిర్మించారు.విమానాశ్రయ మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు,154 ఎకరాల ఏరోసిటీ,నివాస టౌన్ షిప్,పారిశ్రామిక మండలి,ఏరోస్పేస్ హబ్లను కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేస్తున్నారు.దీంతో వ్యాపారం,లాజిస్టిక్స్, నైపుణ్యాభివృద్ధి,శిక్షణ,ఏరోస్పేస్ అనుబంధ పరిశ్రమలకు అనువైన సమగ్ర పర్యావరణ వ్యవస్థ ఏర్పడనుంది.వ్యూహాత్మక స్థానం,ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు,భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కీలక చోదకశక్తిగా,అలాగే తూర్పు భారతదేశానికి ప్రధాన ప్రవేశ ద్వారంగా అవతరించనుంది.అనుబంధం విశాఖ విమానాశ్రయం (అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం,భోగాపురం) ముఖ్యాంశాలు..భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపొందిన విమానాశ్రయం ప్రారంభ దశలో ఏటా 6 మిలియన్ ప్రయాణికులను నిర్వహించే సామర్థ్యం:భవిష్యత్తులో 40 మిలియన్ మందికి పైగా ప్రయాణికులను నిర్వహించే స్థాయికి విస్తరణ.సాంకేతికత,కార్యనిర్వహణ సామర్థ్యం,ప్రయాణికుల అనుభవానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ రూపొందించిన స్మార్ట్ విమానాశ్రయం.టెక్నాలజీ,ఇన్నోవేషన్ సెల్ఫ్-సర్వీస్,సెల్ఫ్-బ్యాగ్ డ్రాప్ ఫెసిలిటీస్తో కూడిన డిజియాత్ర-ఎనేబుల్డ్ ట్రావెల్.రియల్-టైమ్ ఎయిర్పోర్ట్ మేనేజ్మెంట్ కోసం ఏఐ ఆధారిత ఎయిర్పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్స్ సెంటర్.ట్రాఫిక్ మేనేజ్మెంట్,వాష్రూమ్ మానిటరింగ్,ట్రాలీ ట్రాకింగ్ కోసం స్మార్ట్ సిస్టమ్స్.పటిష్ఠమైన మౌలిక సదుపాయాలు తీర ప్రాంతాల్లోని తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా విమానాశ్రయాన్ని నిర్మించారు.టెర్మినల్ను గంటకు 275 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులను,ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్ను గంటకు 295 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులను తట్టుకునేలా రూపకల్పన చేశారు.కార్గో,లాజిస్టిక్స్ ఏటా 25,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 5,000 చ.మీ.కార్గో టెర్మినల్.ఔషధాలు,సీఫుడ్స్,త్వరగా పాడయ్యే వస్తువుల కోసం కోల్డ్-చైన్ ఫెసిలిటీస్.సస్టైనబిలిటీ 5 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ మద్దతుతో.ప్రపంచ స్థాయి గ్రీన్ బిల్డింగ్,ఎనర్జీ-ఎఫిషియెన్సీ స్టాండర్డ్స్ అనుగుణంగా రూపకల్పన చేయబడింది.సుస్థిర అభివృద్ధి 5 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ద్వారా పర్యావరణహిత విద్యుత్ వినియోగం.ప్రపంచ స్థాయి గ్రీన్ బిల్డింగ్,ఇంధన సామర్థ్య ప్రమాణాలకు అనుగుణంగా రూపకల్పన.కేవలం విమానాశ్రయం మాత్రమే కాదు విమానయానం,ఎంఆర,తయారీ పరిశ్రమలు,లాజిస్టిక్స్ రంగాల అభివృద్ధికి తోడ్పడేలా 154 ఎకరాల ఏరోసిటీ,139 ఎకరాల నివాస టౌన్షిప్,500 ఎకరాల ఏవియేషన్ హబ్తో కూడిన సమగ్ర అభివృద్ధి ప్రాజెక్టు.



## పరారీలో వైసీపీ నేత చింతాడ రవికుమార్..!!



( నేటి శుభోదయ ఆగస్టు : 01 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస నియోజకవర్గం బూర్జ పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై ప్రవల్లిక పై వైసీపీ నేతలు దౌర్జన్యానికి పాల్పడిన ఘటన తీవ్ర వివాదాస్పదమైంది. ఈ వ్యవహారంలో ఆమదాలవలస వైసీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ (ఏ 1) సహా 21 మందిపై పోలీసులు పలు తీవ్రమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేయడంతో ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి చింతాడ రవికుమార్ అజ్ఞాతంలోకి వెళ్లారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలాస టీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు.

## కొత్తగా 9 కరోనా కేసులు నమోదు.!



( నేటి శుభోదయ ఆగస్టు : 01 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) ఏపీలో కొత్తగా 9 కరోనా కేసులు నమోదవడంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం కేసుల సంఖ్య 59కి చేరింది. వీటిలో అత్యధికంగా విశాఖపట్నం జిల్లాలో 6 కేసులు వెలుగుచూడగా, అనకాపల్లి, విజయనగరం, నెల్లూరు జిల్లాల్లో ఒక్కో కేసు చొప్పున నమోదయ్యాయి. ఇప్పటివరకు రాష్ట్రంలో 531 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా, ఒక్క విశాఖ జిల్లాలోనే అత్యధికంగా 11 కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## మిస్సింగ్ కేసుల్లో అనకాపల్లి టౌన్ పోలీసుల మెరుపు స్పందన.!

**- ఇద్దరు మహిళల సురక్షిత గుర్తింపు**

( నేటి శుభోదయ ఆగస్టు : 01 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) అనకాపల్లి పట్టణం, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీస్ ఆదేశాల మేరకు, మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనకాపల్లి టౌన్ పోలీసులు ప్రత్యేక బృందాలతో సమర్థవంతంగా పనిచేసి, వేర్వేరు మిస్సింగ్ కేసుల్లో ఇద్దరు వివాహితలను సురక్షితంగా వెలికితీశారు.టౌన్ సీఐ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) జి.ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బృందం ఈ ఆపరేషన్లను దిగ్విజయంగా పూర్తి చేసింది.

కేసుల వివరాలు:

### 1. బెంగళూరులో గుర్తించిన మొదటి కేసు:

సంఘటన: గత జూన్ 23న బీ,ఆర్,టీ,ఎస్ కాలనీకి చెందిన ఓ వివాహిత కనిపించడం లేదని అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదైంది.పోలీసుల చర్య: ఫిర్యాదు అందడమే తడవుగా రంగంలోకి దిగిన పోలీసులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బాధితురాలు బెంగళూరులో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ప్రత్యేక బృందాన్ని బెంగళూరు పంపి, ఆమెను సురక్షితంగా అనకాపల్లికి తీసుకువచ్చారు.చట్టపరమైన రక్షణ: అనంతరం ఆమె తన కుటుంబ సభ్యులతో వెళ్లేందుకు నిరాకరించడంతో, ఆమె రక్షణ మరియు హక్కులను గౌరవిస్తూ చట్టపరమైన నిబంధనల ప్రకారం అనకాపల్లిలోని వన్ స్టాప్ సెంటర్ (వన్ స్టాప్ సెంటర్ ) కు సురక్షితంగా అప్పగించారు.

### 2. హైదరాబాద్లో ముగిసిన రెండో ఆపరేషన్:

సంఘటన: జులై 23న ముత్రాసి కాలనీకి చెందిన మరో వివాహిత కనిపించడం లేదని స్టేషన్లో ఫిర్యాదు అందింది.

పోలీసుల చర్య: కేవలం రోజుల వ్యవధిలోనే దర్యాప్తును వేగవంతం చేసి, సదరు మహిళ హైదరాబాద్లో ఉన్నట్లు ఆధారాలు సేకరించారు. ప్రత్యేక పోలీసు బృందం తక్షణమే హైదరాబాద్ వెళ్లి ఆమెను రక్షించి, అనకాపల్లికి తీసుకువచ్చారు.చట్టపరమైన రక్షణ: సీఐ జి.ప్రేమ కుమార్ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం, ఆమె కూడా తన కుటుంబ సభ్యులతో వెళ్లేందుకు నిరాకరించడంతో చట్టపరమైన నిబంధనల ప్రకారం ఆమెను కూడా వన్ స్టాప్ సెంటర్ (వన్ స్టాప్ సెంటర్ ) కు సురక్షితంగా అప్పగించారు.




**జిల్లా ఎస్పీ మరియు అధికారుల ప్రశంసలు:**

బాధితుల కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకుని, సమయానుకూలంగా స్పందించి రెండు కేసులను చాకచక్యంగా ఛేదించిన అనకాపల్లి టౌన్ సీఐ జి.ప్రేమ కుమార్ మరియు వారి ప్రత్యేక పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీస్ ప్రత్యేకంగా అభినందించారు."ప్రజల, ముఖ్యంగా మహిళల రక్షణే జిల్లా పోలీసుల ప్రథమ కర్తవ్యం. బాధితులకు తక్షణ న్యాయం, రక్షణ కల్పించడంలో అనకాపల్లి పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారు.

## ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు కొత్త దశ

( నేటి శుభోదయ ఆగస్టు : 01 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశ-దిశ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు.

ఉత్తరాంధ్రకే వలస వచ్చే రోజులొచ్చాయి

ప్రధాని మోదీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనేనని చెప్పారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సీఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లలో రూ.2,784 కోట్లతో 8



సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని... దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార--గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

ప్రధాని చేతుల మీదుగానే పోలవరం... అమరావతి

విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోదీకి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాదు" అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్బస్ దిగుతోందని, అభివృద్ధిని అడ్డుకున్నవారు అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు.

మోదీ విధానం 'నేషన్ ఫస్ట్'

ప్రపంచం ఐటీ నుంచి ఏఐ వైపు అడుగులు వేస్తున్న సమయంలో దేశానికి ప్రధాని మోదీ లాంటి సమర్థ నాయకుడు అవసరం ఉందని సీఎం అన్నారు. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ను నాలుగో స్థానానికి తీసుకొచ్చారని కొనియాడారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడు మోదీనేనని అన్నారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధాల వల్ల భారత దేశంపై ఆ ప్రభావం పడకుండా చూడడంలో ప్రధాని మోదీ సక్సెస్ అయ్యారని గుర్తు చేశారు. వివిధ దేశాల ప్రజలు సరైన నాయకత్వం కోసం.. సరైన నాయకుడు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో... భారత దేశానికి మోదీ రూపంలో అద్భుతమైన నాయకత్వం లభించిందని... ఇది దేశ ప్రజల అదృష్టమన్నారు. క్లిష్ట కాలంలో కూడా 144 కోట్ల భారత ప్రజల ఆశలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాని మోదీ ఒక్కరి వల్లే సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. మోదీని విమర్శించే వారికి కూడా ఆయన చేసిన మంచి... దేశానికి చేసిన సేవలు తెలుసని చెప్పారు. ప్రధాని మోదీకి దేశ ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ వంటి నాయకుణ్ని చూడలేదని, "రైట్ టైమ్... రైట్ ప్లేస్... రైట్ మ్యాన్" మోదీయేనని వ్యాఖ్యానించారు.

ఎయిర్ పోర్ట్ టెర్మినల్లో కళాకృతులను ఆసక్తిగా తిలకించిన ప్రధాని

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ను ప్రారంభించిన అనంతరం చెక్-ఇన్ హాల్, ఆధునిక ప్రయాణికుల సదుపాయాలు, సాంకేతిక వ్యవస్థలను పరిశీలించారు. విమానాశ్రయ మాస్టర్ ప్లాన్, ఏవియేషన్ హబ్, ఏవియేషన్ ఎడ్యుసిటీ నమూనాలను జీఎంఆర్ ప్రతినిధులు వివరించారు. టెర్మినల్లో ఏర్పాటు చేసిన భారీ వీడియో వాల్లో ప్రదర్శించిన ఉత్తరాంధ్ర చరిత్ర, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రికి వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలోని తెలుగు కళా సంపదను ప్రతిబింబించే కళాఖండాలను ప్రధాని ఆసక్తిగా తిలకించారు. టెర్మినల్ నుంచి ఓపెన్టాప్ జీపులో సభా వేదికకు చేరుకునే మార్గం మధ్యలో గిరిజన మహిళలు.. విద్యార్థినులు చేసిన థింసా నృత్యంతో ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగత పలికారు. సభా ప్రాంగణానికి చేరుకున్న ప్రధానమంత్రికి ప్రజలు జాతీయ జెండాలు ఊపుతూ కరతాళధ్వనులతో స్వాగతం పలికారు. సభా వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొందూరు ఖాదీ శాలువాతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కలిసి ఉత్తరాంధ్ర కళా వైభవానికి ప్రతీక అయిన బొబ్బిలి వీణను ప్రధానమంత్రికి జ్ఞాపికగా అందజేశారు. ఓపెన్ టాప్ జీపులో ప్రధాని మోదీ వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉన్నారు. వేదికపై గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చంద్రబాబు కృషితోనే ఏపీకి పెట్టుబడుల వెల్లువ: ప్రధాని ప్రశంసలు

రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కార్లో కీలక భాగస్వాములుగా ఉన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పెట్టుబడులు--ఉపాధి--అభివృద్ధి అనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయని, ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, చివరికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి నమూనాను ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రధాని మోదీ ప్రశంసించారు.

నేటి శుభోదయ
ఆదివారం - 02 - ఆగష్టు - 2026

# ఏఐపై అంబానీ ఫోకస్

## రిలయన్స్ ముసాయిదా మేనిఫెస్టో ఆవిష్కరణ
## ఉద్యోగుల ఉత్పాదకత పది రెట్లు పెంపు లక్ష్యం
## సమాజ శ్రేయస్సుపైనా ద ృష్టి

న్యూఢిల్లీ: ఆయిల్ నుంచి రిటైల్, టెలికం వరకు వివిధ రంగాల్లో విస్త ృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ రాబోయే రోజుల్లో అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ దిగ్గజంగా రూపాంతరం చెందాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆరు లక్షలకు పైగా ఉన్న ఉద్యోగుల ఉత్పాదకతను పది రెట్లు పెంచుకోవాలని, దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజంపై పది రెట్లు సానుకూల ప్రభావం చూపేలా వ్యవహరించాలని నిర్దేశించుకుంది. ఈ లక్ష్య సాధనకు తోడ్పడేలా, కంపెనీ ఏఐ మేనిఫెస్టోను రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మంగళవారం ఆవిష్కరించారు. 'మానవ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన సాంకేతిక పురోగతి'గా క ృత్రిమ మేధను ఈ సందరరేగా అభివరి?ంచారు. దేశీయంగా డిజిటల్ పరివర్తనకు సారథ్యం వహించిన విధంగానే ఏఐ విప్లవానికి కూడా నేత ృత్వం వహించాలని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. భద్రత, విశ్వసనీయత, జవాబుదారీతనం హామీతో ప్రతి భారతీయునికి అతి తక్కువ వ్యయాలతో ఏఐని అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. 'అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ కంపెనీగా మారే దిశగా రిలయన్స్ ముందుకు సాగుతోంది. రిలయన్స్ ఏఐ ముసాయిదా మేనిఫెస్టోను సిద్ధం చేసుకున్నాం. కార్యాచరణ ప్రణాళిక అమలుకు ఇది గైడ్‌గా పనిచేస్తుంది' అని అంబానీ పేర్కొన్నారు.

### ఐడియాలకు ఆహ్వానం..

టెలికం, రిటైల్, ఎనర్జీ, మెటీరియల్స్, లైఫ్ సైన్సెస్, ఆర్థిక సేవలు, మీడియా తదితర వ్యాపార విభాగాలతో పాటు దాత ృత్వ కార్యకలాపాలవ్యాప్తంగా ఏఐని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ఉపయోగపడే ఐడియాలు ఇవ్వాలని ఉద్యోగులను అంబానీ కోరారు. జనవరి 10 నుంచి 26 వరకు కొత్త ఆలోచనలను తెలియజేయాలని సూచించారు. ఏఐ హార్డ్‌వేర్, రోబోటిక్స్‌లాంటి వాటితో సమర్ధత, సుస్థిరత, సాంకేతిక స్వావలంబనను సాధించేందుకు గణనీయంగా అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

### మేనిఫెస్టో ఇలా..

మేనిఫెస్టో మొదటి భాగంలో అంతర్గత పరివర్తన, ఏఐని టెక్నాలజీ ప్రాజెక్టుగా కాకుండా కొత్త పని విధానంగా పరిగణించే అంశాలను చేర్చారు. రెండో భాగంలో దేశీయంగా ఏఐ పరివర్తనకు తోడ్పడే విజన్‌ని పొందుపర్చారు. కొనుగోళ్ల నుంచి చెల్లింపుల వరకు, నియామకాల నుంచి రిటైర్మెంట్ల వరకు, ప్లాంటు నుంచి పోర్టు వరకు కీలకమైన విధుల్లో మానవ ప్రమేయాన్ని తగ్గించే విధంగా, నిర?యాల ప్రక్రియకు తోడ్పడేలా సంస్థవ్యాప్తంగా ఏఐతో పని విధానాల్లో మార్పులను తొలి భాగంలో ప్రస్తావించారు. డేటా, సమన్వయం, భద్రత, వివిధ వ్యాపారాలవ్యాప్తంగా పర్యవేక్షణ మొదలైన వాటన్నింటికీ ప్రమాణాలు నిర్దేశించేలా పన్నెండు అంచెల డిజిటల్ ఫంక్షనల్ కోర్ (డీఎఫ్‌సీ) ఉంటుంది. తమ వ్యాపారాలు, దాత ృత్వ కార్యకలాపాల ద్వారా ఏఐ ఆధారిత భారతదేశ పరివర్తనకి తోడ్పడాలనే రిలయన్స్ ఆకాంక్షలను ప్రతిఫలించేలా రెండో భాగం ఉంటుంది. ఆరోగ్య సంరక్షణ, విద్య, సమ్మిళిత ఆర్థిక సర్వీసులు మొదలైన వాటిల్లో ఏఐ దన్నుతో కొత్త సొల్యూషన్స్, కొత్త మెటీరియల్స్‌ను కనుగొనేందుకు అపార అవకాశాలు ఉన్నాయని అంబానీ చెప్పారు




# సోషల్ మీడియా వినియోగం.. ఇండియన్ ఆర్మీ కొత్త రూల్స్!




భారత సైన్యం.. తమ సిబ్బందికి సోషల్ మీడియా వినియోగంపై ఉన్న నిబంధనలను పాక్షికంగా సవరించింది. గతంలో ఉన్న కఠినమైన నిషేధాలను సడలిస్తూ, ఎంపిక చేసిన కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో నిష్క్రియాత్మక భాగస్వామ్యాన్ని అనుమతిస్తూ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ కొత్త ఉత్తర్వులను జారీ చేసింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఇంటెలిజెన్స్ (డీజీఎంఐ) రూపొందించిన ఈ నూతన మార్గదర్శకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.

### ఏమిటీ నిష్క్రియాత్మక భాగస్వామ్యం?

కొత్త విధానం ప్రకారం.. సైనిక సిబ్బంది ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫామ్‌లను సమాచారం తెలుసుకోవడానికి లేదా కంటెంట్‌ను చూడటానికి మాత్రమే ఉపయోగించవచ్చు. అయితే.. ఈ ప్లాట్‌ఫామ్‌లలో ఎటువంటి యాక్టివ్ ఎంగేజ్‌మెంట్ ఉండకూడదు. అంటే..

పోస్ట్‌లు పెట్టడం, ఫొటోలు అప్‌లోడ్ చేయడం చేయకూడదు.

### ఇతరుల పోస్టులపై వ్యాఖ్యానించడం నిషేధం.

లైక్ చేయడం, షేర్ చేయడం లేదా పోస్టులకు రియాక్ట్ అవ్వడం వంటివి చేయకూడదు.

డైరెక్ట్ మెసేజ్‌లు పంపడంపై కూడా నిషేధం కొనసాగుతుంది.

### ఇన్‌స్టాగ్రామ్‌కు అధికారిక అనుమతి

ఈ అప్‌డేట్‌లో భాగంగా ఇన్‌స్టాగ్రామ్‌ను అధికారికంగా.. 'పరిమిత వినియోగ' సోషల్ మీడియా జాబితాలో చేర్చారు. కేవలం నిఘా, సమాచార సేకరణ ప్రయోజనాల కోసం మాత్రమే దీన్ని వాడాలని, వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకోవడానికి వీల్లేదని ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయి.

### కమ్యూనికేషన్, ప్రొఫెషనల్ ప్లాట్‌ఫామ్‌లు

వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్కైప్ యాప్‌లను సాధారణ స్థాయి సమాచార మార్పిడికి ఉపయోగించవచ్చు. అయితే, గ్రహీత ఎవరో కచ్చితంగా తెలిసినప్పుడు మాత్రమే కమ్యూనికేట్ చేయాలి. దీనికి పూర్తి బాధ్యత సదరు సిబ్బందిదే. లింక్డ్ఇన్ వ ృత్తిపరమైన అవసరాల కోసం, అంటే రెజ్యూమ్‌లు అప్‌లోడ్ చేయడం లేదా ఉద్యోగ సమాచారం కోరడం వంటి పనులకు మాత్రమే దీన్ని అనుమతిస్తారు. యూట్యూబ్, కోరా వీటిని కేవలం జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మాత్రమే వాడాలి.

### కఠినమైన హెచ్చరికలు

సౌలభ్యాలను కల్పిస్తూనే సైన్యం కొన్ని అంశాలపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. క్రాక్డ్ సాఫ్ట్‌వేర్‌లు, ఉచిత మూవీ పోర్టల్స్, టొరెంట్, వెబ్ ప్రాక్సీలు, వీపీఎన్ సర్వీలకు వాడకూడదు. చాట్ రూమ్‌లు, ఫైల్ షేరింగ్ ప్లాట్‌ఫామ్‌ల జోలికి వెళ్లవద్దని సూచించింది. క్లౌడ్ ఆధారిత డేటా సేవల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

### 2020లో 89 యాప్‌లపై నిషేధం

జులై 2020లో చైనాతో సరిహద్దు ఉద్రిక్తతలు, సైబర్ భద్రతా ముప్పుల నేపథ్యంలో.. భారత సైన్యం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సహా 89 యాప్‌లను తక్షణమే తొలగించాలని తన సిబ్బందిని ఆదేశించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం నిషేధించిన 59 చైనా యాప్‌లు కూడా ఉన్నాయి. తాజా సవరణలు సైనిక భద్రతను కాపాడుతూనే మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా సిబ్బందికి కొంత వెసులుబాటు కల్పించే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.

# ఆనె పరిగెతో ఇన్ని లాభాలా!



ఈ అడవి పండుకు ఇంగ్లీష్ పేరు: వైల్డ్ జుజుబె. తెలుగు పేర్లు: గొట్టె తీగ, పిండి పరిఘము, ఆనె పరిగె, తెల్ల పరిగె. అస్సామీస్: బిధావో భోగారి, బోన్ బాగరి, బోన్ బొగోరి, డిండవో బోగన్. ఒరియా: తినకోలి. కన్నడ: కట్టిలండల్, బేలహదు, బిళీముళ్ళిహను, కనిక, కొట్ట ముల్లుహణ్ణు.

గుజరాతీ: తోరన్. తమిళం: కట్టిలండల్, తోతరి, తోటన. మలయాళం: జాలి, కొట్ట వుుళ్ళు, తొడలి, తుటరి, మలంతుటలీ. మరాఠీ: తురన్, తోరణ. హిందీ: చూర్ణ, సూరన్. సంస్కృతం: ఘంటా అని పిలుస్తారు. ప్రాంతాలను బట్టి ఉచ్ఛారణలో కొంత తేడా ఉంటుంది. ఇది జిట్ట రేగు కుటుంబానికి చెందినది. దీనికి కూడా ముండ్లు కురచగా జంటగా కానీ ఒంటరిగా కానీ ఉంటాయి. తెల్ల పరిగె దాదాపు 5--7 మీటర్లు ఎత్తు వరకు పెరుగుతుంది. మానుకు దగ్గరలో వేరే చెట్టు ఉంటే దాని సహాయంతో తీగలా కూడా పెరుగుతుంది. రేగు చెట్టులా ఇది కూడా ఆకులు రాల్చుతుంది. పండ్లు తెల్లగా ఉండి, అడుగు భాగాన కొద్ది నాటి కాషాయం రంగు ఉంటుంది. పండ్లు తెల్లగా ఉన్నందున దీనికి చెంచులు 'తెల్ల పరిగె' లేక ఆనె పరిగె అని పిలుస్తారు. థాయిలాండ్‌లో దీని ఉనికి ఎక్కువగా ఉంది. ఇండియా, చైనా, మయన్మార్, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక, బాంగ్లాదేశ్ తదితర దేశాల్లోని ఉష్ణ మండల అడవుల్లో పెరుగుతుంటాయి. భారతదేశంలో మాత్రం ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్, అస్సాం, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్--నికోబార్ దీవుల్లో ఈ చెట్లు ఉన్నాయి. తెలంగాణలోని నల్లమల అడవులలో అక్కడక్కడా ఉన్నాయి. ముఖ్యంగా మల్లాపూర్, కుడిచింత బయలు మొదలగు ప్రాంతాలలో గమనించవచ్చు. అక్కడి చెంచుల అభిప్రాయం మేరకు ఈ చెట్లు చాలా వరకు కనుమరుగవుతున్నాయి. వీటిని అభివృద్ధి పరిచే అవసరం ఎంతైనా ఉంది.

### ఆనె పరిగె పండు ఉపయోగాలు

పండ్లు తెలుపు రంగులో ఆకర్షణీయంగా ఉంటాయి. పండులో గుజ్జు కొంత వరకు పిండిగా ఉండి రుచికరంగా ఉండటం వలన చెంచులు ఈ పండ్లను బాగా ఇష్ట పడుతారు. జీవాలు వీటి ఆకులను బాగా ఇష్టపడతాయి. పంటపొలం చుట్టూ తెల్లపరిగె కొమ్మలను కంచెగా వేసుకొని పశువులు ఇతర జంతువుల నుండి పంటను కాపాడుకోవచ్చు. రాలిన పండ్లను ఉడుతలు, కుందేళ్లు ఇతర జంతువులు ఇష్టంగా తింటాయని చెంచులు అన్నారు.

### తెల్ల పరిగెను

చెంచులు, ఇతరులు అనేక రోగాలను నయం చేయటానికి వాడుతారు. ముఖ్యంగా విరేచనాలు, అల్సర్లు, చర్మ వ్యాధులు, దగ్గు, రక్తపోటు మొదలైన వాటికి వాడతారు. ఈ పండులో ఉన్న ఔషధ, పోషక గుణాలు ఉన్నందు వల్ల పోషక లోపాలను కొంతవరకు అరికట్టవచ్చు. ఆ పండ్లలో కూడా ఇతర పంటల్లో మాదిరిగానే చక్కెర, కొవ్వు, పీచు మొదలైన పదార్థాలు ఉంటాయి. పోషకాల విశ్లేషణ ఈ పట్టికలో పొందుపరిచాం...

పండ్లు: మార్చ్ - ఏప్రిల్ నెలలోకాస్తాయి. 5-7 మీటర్ల ఎత్తు పెరుగుతుంది

# మొక్కజొన్న చొప్పతో జెట్ ఇంధనం!

మొక్కజొన్న కంకుల్ని కోసిన తర్వాత మిగిలే ఎండు చొప్పతో జెట్ విమానాలను నడిపే ఖరీదైన ఇంధనాన్ని రూపొందించడం ద్వారా ఖర్చు తగ్గించుకోవటంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. పశ్చమాసియా యుద్ధం ?ర?ంభమైన తర్వాత విమానయాన ఇంధనం ధర రెట్టింపైంది. విమానయాన సంస్థలు పెట్రోలియంకు ప్రత్యామ్నాయాలను కనుగొని, తమ ఉద్గారాలను తగ్గించుకోవాలని చూస్తున్నాయి. మొక్కజొన్న పంట వ్యర్థాలను ఇంధనంగా మార్చడం దీనికి ఒక గొప్ప ఆరంభం కానుంది. ప్రతి పంట కోత కాలం తర్వాత అమెరికాలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా మొక్కజొన్న పొలాలు ఎండిన చొప్ప, ఆకులతో నిండి?ోతాయి. మొక్కజొన్న కంకులను సేకరించిన తర్వాత మిగిలి?ోయే వ్యర్థాలు ఇవి. కొంతమంది రైతులు ఈ చొప్పను జంతువులకు మేతగా వేస్తారు లేదా పంటల మధ్యన ఆచ్ఛాదనగా లేదా సహజ కం?ోస్టు ఎరువుగా తయారు చేసి భూసారాన్ని పెంచటానికి ఉపయోగిస్తారు. కానీ, అమెరికా వంటి దేశాల్లో మొక్కజొన్న వ్యర్థాల్లో చాలా భాగం సరిగ్గా ఉపయోగపడకుండానే మిగిలిపోతోంది. వరల్డ్ రిసోర్స్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్‌ఐ) తాజా పరిశోధన ప్రకారం.. విమానయాన రంగంలో ఉద్గారాలను తగ్గించటం అత్యంత క్లిష్టతరమైన పని. అయితే, మొక్కజొన్న వ్యర్థాలను ఈ పని కోసం సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చని తేలింది. మొక్కజొన్న చొప్ప నుంచి జెట్ ఇంధనాన్ని తయారు చేయటం ద్వారా ఈ ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్‌ను వాతావరణ మార్పులకు దోహదపడకుండా తీర్చవచ్చు. ఇరాన్‌పై యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి మూసివేతతో ముడి చమురుతో తయారయ్యే సాంప్రదాయ జెట్ ఇంధనం ధర ప్రపంచవ్యాప్తంగా ఇటీవల రెట్టింపు అయ్యింది. కానీ, ప్రపంచ ఉద్గారాల్లో 2.4% కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోలియం జెట్ ఇంధనానికి ప్రత్యామ్నాయాలను అభివృద్ధి చేసే కృషి ఈ యుద్ధానికి ముందే మొదలైంది. విమాన ప్రయాణానికి డిమాండ్ పెరిగేకొద్దీ, 2050 నాటికి ఈ ఇంధన కాలుష్యం మూడు రెట్లు పెరుగుతుందని అంచనా.

### చొప్పతో 10% జెట్ ఇంధనం

మొక్కజొన్న చొప్ప వ్యర్థాలతో జెట్ ఇంధనం తయారీ ప్రక్రియ మనుషులకూ, పర్యావరణానికీ కూడా మేలు చేసే ఒక మెరుగైన ప్రత్యామ్నాయం అని డబ్ల్యూఆర్‌ఐ పరిశోధనలో తేలింది. నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి పొలాల్లోనే వదిలివేయాల్సిన భాగాన్ని మినహాయించిన తర్వాత, అమెరికాలో ప్రతి సంవత్సరం 9 కోట్ల టన్నుల మొక్కజొన్న చొప్ప అందుబాటులో ఉంటుందని అంచనా. ఇది 300 కోట్ల గ్యాలన్ల నిజమైన సుస్థిర ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి సరిపోతుంది. ఈ మొత్తం అమెరికా వైమానిక ఇంధన కాలుష్యాన్ని 75% తగ్గింపునకు దోహదపడుతుంది. అంతేకాకుండా, అమెరికా జెట్ ఇంధన అవసరతను 10 శాతం వరకూ తీరుస్తుంది. ప్రస్తుతం అమెరికాలో మొక్కజొన్న ఇథనాల్‌ను జెట్ ఇంధనంగా మార్చుతున్నారు. ఈ పనికి స్వస్తి చెప్పటం ద్వారా ఆహార ధాన్యాలను ఇంధనానికి వాడటం మానుకోవచ్చు. దీని వలన కలిగే ప్రయోజనం కేవలం వాతావరణానికి మాత్రమే పరిమితం కాదు. మొక్కజొన్న చొప్ప ఇంధనోత్పత్తి అనేక ఉద్యోగాలను, ఇతర ఆర్థిక ప్రయోజనాలను సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. డబ్ల్యూఆర్‌ఐ పరిశోధన ప్రకారం, సంవత్సరానికి 300 కోట్ల గ్యాలన్ల మొక్కజొన్న చొప్పతో వైమానిక ఇంధనం ఉత్పత్తిలో పెట్టుబడి పెట్టడం వల్ల 99 వేల నుంచి 2.14 లక్షల ఉద్యోగాలు సృష్టించవచ్చు. సంబంధిత ఆర్థిక కార్యకలా?లు వేలాది కోట్ల డాలర్ల పన్ను రాబడి అదనంగా చేకూరుతుందని అంచనా.

### ప్రాథమిక దశలో పరిశోధనలు

మొక్కజొన్న చొప్పను జెట్ ఇంధనంగా మార్చే సాంకేతికతలపై పరిశోధనలు ఇంకా ప్రాథమిక దశలో ఉన్నాయి. సాంప్రదాయ జెట్ ఇంధనాలతో ధరల పరంగా ఈ ప్రత్యామ్నాయ ఇంధనం ఇంతకుముందు వరకు ?ోటీపడలేక?ోవడం కూడా ఇందుకు ఓ కారణం. కానీ ఇరాన్‌పై యుద్ధం వంటి భౌగోళిక రాజకీయ సంఘర్షణల కారణంగా సాంప్రదాయ ఇంధన ధరలు భారీగా పెరగడంతో ఈ అంతరం తగ్గుతోంది. దీనివల్ల కొత్త రకాల విమానయాన ఇంధనోత్పత్తి రంగం పెట్టుబడిదారులకు, విమానయాన సంస్థలకు మరింత ఆకర్షణీయంగా మారుతోంది. పరిశోధన, అభివృద్ధికి విధానపరమైన మద్దతు, విస్తరణ ప్రోత్సాహకాలు లేకుండా మొక్కజొన్న చొప్పతో ఇంధనం ఉత్పత్తి సాంకేతికతల అభివృద్ధి యజ్ఞం నెరవేరదు. డబ్ల్యూఆర్‌ఐ పరిశోధన ప్రకారం, అన్ని సమస్యలకు ఒకే పరిష్కారంగా పనిచేసే సాంకేతికత అంటూ ఏదీ లేదు. దానికి బదులుగా, ఏ సాంకేతికతలకు అత్యధిక సామర్థ్యం ఉందో అర్థం చేసుకోవడానికి, విభిన్న రకాల సాంకేతికతల పరిశోధన, అభివృద్ధికి విధానాల మద్దతు ఇవ్వాలి. మొక్కజొన్న చొప్ప అమెరికాలో అత్యంత సవృద్ధిగా లభించే వ్యవసాయ వ్యర్థం. చొప్ప ఆధారిత విమానయాన ఇంధనోత్పత్తి పరిశ్రమ మన ఇంధన భద్రతకు దోహదపడటంతో పాటు, విమానయాన ఉద్గారాలను తగ్గించి, మొక్కజొన్న ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చెయ్యగలదని నిపుణులు భావిస్తున్నారు.



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .